# ఆఖరి ఇంటర్వ్యూ

## — సి. జయబాలకృష్ణ

తెల్లవారింది.

వొళ్ళువిరుచుకుంటూ పక్కమీదినుంచి కదిలాడు శ్రీధర్.

రాత్రంతా నిద్రపట్టలేదు. కడుపులో ఏమీ లేకపోవటం మూలంగా.

మూడురోజులనుంచీ తిండిలేదు. టీనీళ్ళు. మంచినీళ్ళతో దొర్లించేశాడు. ఇది మూడో రోజు తిండిలేక, నిద్రలేక విపరీతమైన నీరసంగావుంది.

పక్కకి తిరిగిచూశాడు.

సాగర్ పక్కమీదలేడు. నీళ్ళగదిలో నీళ్ళ చప్పుడు వినిపిస్తోంది.

నీరసంగా అలాగే పక్కమీద పడుకొని వున్నాడు శ్రీధర్.

భవిష్యత్తు దిగులుగా, అంధకారంలా కనిపిస్తోంది. 'ఆశఅనేది ఏకోశానా వున్నట్టులేదు.

"ఏరా ఇంకా ఎంతసేపు పడుకుంటావు? లే స్నానాల గదిలోనుంచివచ్చి" బట్టలువేసుకుంటూ అడిగాడు సాగర్.

"లేచిమటుకూ ఏంచెయ్యాలి," విరాశ ధ్వనించింది శ్రీధర్ గొంతులో.

"ఇవ్వాళ నీకు ఇంటర్వ్యూ వుందనావు కదూ; వెళ్ళొద్దూ?"

ఆమాటతో కాస్త ఉలిక్కిపడ్డటుగాఅయి, లేచికూర్చున్నాడు శ్రీధర్. కళ్ళు తిరిగినట్లయింది.

"అవును. నేను మర్చిపోయాను"

"మరి.... లే...."

లేచి ఏంచెయ్యాలి ఎలావెళ్ళాలి? డబ్బులు లేవు. విపరీతమైన నీరసంగావుంది. లేస్తే కళ్ళు తిరుగుతున్నాయి. ఏడుపొచ్చేస్తుంది శ్రీధర్ కి.

"ఎలా వెళ్ళనురా? నాదగ్గర పైసాలేదు"

"అదేమిటిరా? నాకు రెండురోజులముందు చెబితే, నేను నీకు పదిరూపాయలు సర్దేవాడ్నికదా! ఇప్పుడు నాదగ్గరకూడాలేవు. అయినా చూస్తానుండు" అని జేబులోనుంచి చెయ్యిపెట్టి డబ్బులు పైకితీశాడు సాగర్. చిల్లర, రూపాయినోట్లు.... అంతాకలిసి ఐదురూపాయల పైనవుంది.

'మొదటి తారీఖు రావాలంటే, ఇంకా పది రోజులుపైనే గడవాలి. ఎలా?' క్షణంసేపు ఆలోచించి అందులోనుంచి రెండురూపాయలు తీసి శ్రీధర్ కిచ్చాడు సాగర్.

తీసుకోవటానికి, తప్పుచేస్తున్నట్టుగా అనిపించింది శ్రీధర్ కి.

"తీసుకో"

"ఇప్పటికే నీకు చాలా రుణపడిపోయాను

---

తన ఎమ్మే డిగ్రీకి విలువలేదు తను ఆ డిగ్రీ సంపాదించటానికి తన తల్లి ఎంత కష్టపడ్డదో.... అమ్మ గుర్తుకి వచ్చేటప్పటికి, కళ్ళు చెమర్చాయి శ్రీధర్ కి హృదయమంతా మండుతున్న పుల్లతో కెలికినట్లైంది. డిగ్రీ సర్టిఫికెట్ల ఫైలు తీసుకుని గదికి తాళంవేసి, బస్ స్టాపువైపు నడిచాడు

---

నీకొచ్చే రెండొందలుతో, నీదగ్గర అప్పులూ, నీమీద ప్రతిచిన్న విషయానికి ఆధారపడటం...."

"పరేలే.... నీకు ఉద్యోగం వచ్చింతరువాత, వడ్డీతోసహా తీర్చేదువుగానిలే.... ముందులేచి త్వరగా తెములు".

"ఈ ఉద్యోగంమాత్రం వస్తుందని నమ్మకమేముంది?"

"నమ్మకంతోనే చెయ్యాలి ఏపనైనా.... ఆ తరువాత అదృష్టం. అదృష్టంవుంటే ఇదే ఆఖరి ఇంటర్వ్యూ కావచ్చు.

లేచి, త్వరగా తెములు. ముందు ఆగడ్డం గీసుకో. ఏనీ అవతారంలో చూస్తే, ఇంటర్వ్యూ రూంలోకికూడా నిన్ను అడుగుపెట్టనివ్వరు"

లేచాడు శ్రీధర్.

'ఎందుకో ఇవ్వాళ చాలా నీరసంగావుంది. ఎనిమిదికావస్తున్నది. అప్పుడే ఎండతీవ్రంగా వుంది. అవును. 'మే' నెలకూడావచ్చేసిందిగా.

తనదగ్గర వెతికి, వో బ్లేడు ఇచ్చాడు సాగర్ శ్రీధర్ కి.

శ్రీధర్ ముఖంకడుక్కుని గడ్డంగీసుకుని స్నానంచేసి వచ్చేటప్పటికి, ప్రక్కనేవున్న ఇరానీ హోటల్ నుంచి టీ తెప్పించాడు సాగర్.

టీ చూసేటప్పటికి ప్రాణం లేచివచ్చినట్లయింది శ్రీధర్ కి.

టీ త్రాగారు ఇద్దరూ.

"నేను పోతానురా. ఆల్ దిబెస్ట్. సాయంత్రము కలుద్దాంమళ్ళీ. అడ్డగాడిదలా తిరిగి, ఏ రాత్రికో రూంకిచేరక, త్వరగావచ్చెయి" అని వెళ్ళిపోయాడు సాగర్.

* * *

పెట్టెలోనుంచివున్న వొక్కజత బయటికి తీశాడు శ్రీధర్. అదీపాతగానేవుంది. అయినా తప్పదు, అంతకంటేలేదు. తన వొంటిమీద



చూసుకున్నాడు. అవి మరీ ఘోరంగావున్నాయి.

ఆరు నెలలుపైనే అవుతోంది తను సాగర్ దూంకివచ్చి.

వచ్చేటప్పుడు వో వందరూపాయలు తెచ్చు కున్నాడు అప్పుచేసి.

అవి కాస్తా అయిపోయినాయి. వుద్యోగం రాలేదు. ఏ చిన్న వ్యాపారంచేద్దామన్నా. పైసా లేదు. అప్పుకూడా సంపాదించే స్థితిలో లేదు.

ఏదో వొక వుద్యోగం సంపాదించి, పెద్ద వయసులో వున్న తల్లిని పోషించాలని ఆవిడ్ని 'వంటమనిషి' చాకిరీ నుంచి తప్పించాలనీ తన కోరిక...., తన ఆశ,....తన జీవితాశయం!

కానీ....అది తనకి గొంతెమ్మ కోరికలా అందని శిఖరంలా వొక సమస్యగా మిగిలి పోతోంది.

తన ఎమ్మే డిగ్రీకి విలువలేదు. తను ఆ డిగ్రీ సంపాదించటానికి తన తల్లి ఎంత కష్ట పడ్డదో...' అమ్మ గుర్తుకి వచ్చేటప్పటికి.

కళు) చెమర్చాయి శ్రీధర్‌కి. హృదయమంతా మండుతున్న పుల్లతో కెలికి నట్లైంది.

డిగ్రీ సర్టిఫికెట్లు వున్న ఫైలు తీసుకుని, గదికి తాళంవేసి, బస్‌స్టాపు వైపు నడిచాడు శ్రీధర్.

* * *

అప్పటికే ఎండవేడి చాలా తీవ్రంగావుంది. ఎండ భరించడం కష్టంగావుంది. నీరసం.... నీరసం....కడుపులో తిప్పుతోంది. వాంతి వచ్చేటట్టుగా వుంది. బలవంతాన ఆపుకున్నాడు శ్రీధర్.




సంపాదనకు-ఆర్థిక పుష్టికి
200 సంపాదనా మార్గాలు
అంబడిపూడి పుస్తకాలు
స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ వెల 10/- రూ
తక్కువ పెట్టుబడితో. భారీ పెట్టుబడితే కుటీర పరిశ్రమలు, పళ్ళపొడి, సబ్బులు, యింకులు, కొవ్వువత్తులు లాంటివి తయారు-చేయడం, ముడి సరుకు దొరికే చోట్లు యితర వివరాలు!...
గృహవైద్యం వెల 10/- రూ
1001 జబ్బులు-వాడే మందులు కషాయాలు, సచిత్రవివరణ. ఇంగ్లీషు మందులు, మాత్రలు, మేగ్నేట్ చికిత్స, బ్యాటరీ చికిత్స. అత్యవసరాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు-డాక్టరు అందుబాటులో లేనివారు, కుటుంబీకులు విధిగా వుంచుకోవలసిన పుస్తకం 20/-రూ ముందుగా పంపాలి వి.పి.పి. పద్ధతి లేదు
జలజ ప్రచురణలు-విజయవాడ-3

జేబులోనుంచి రూపాయితీసి పక్కనేవున్న పాన్‌షాపులో అయిదు పైసలు పెట్టి వొక 'సోంపు' పాకెట్టు కొన్నాడు.

'సోంపు' ప్యాకెట్టుతో పాటు..... తొంభై అయిదు పైసలు చేతిలో పెట్టాడు కొట్టువాడు. రూపాయిలో అప్పుడే అయిదు పైసలు తరిగి పోయినాయి. ఇంక వున్న రూపాయి తొంభై అయిదు పైసలతో తను కోఠీ వెళ్ళి, తిరిగి గదికి చేరుకోవాలి.' నిట్టూర్చాడు శ్రీధర్.

ఏదో బస్సు వచ్చి ఆగింది. ఫుట్ బోర్డు మీద కూడా పుట్టెడు జనం. అంగుళం చోటు కూడా లేదు. అందులోకి ఎగబడి చోటు సంపాదించుకునే శక్తి తనకిలేదు. పుట్టెడు దుమ్ము శ్రీధర్ ముఖంమీద జల్లి, బస్సు ముందుకు కదిలింది.

చుట్టూ కలియజూశాడు శ్రీధర్. బస్‌స్టాపు నిండా వున్నారు జనం. స్త్రీలు, పురుషులూ, స్కూలు పిల్లలు....

ఎవరో చేతిలో ఏదో వీక్లీ పట్టుకుని చాలా సీరియస్‌గా చదువుతున్నాడు. పరీక్షగా వొక నిముషం అతని వంక చూశాడు శ్రీధర్. మధ్యలో సన్నగా నవ్వుకుంటున్నాడు అతను. 'అంత బాగుంది కాబోలు ఆ కథ!'

'వొకప్పుడు తనూ వో చిన్న రచయిత. సాహిత్య ప్రవాహంలో తను ఎప్పుడైనా, అలలపైకి వచ్చేవాడు. అప్పుడప్పుడూ తన కథలు ప్రచురితమయ్యేవి. పాఠకులు కొందరు ఎంతో అభిమానంగా వుత్తరాలు రాసేవాళ్లు. తనని ప్రోత్సహిస్తూ.

ఇప్పటి సంగతా! దాదాపు ఎనిమిది సంవత్సరాల క్రితం ...ఆ రోజులే వేరు. ఆర్థికంగా ఎంత యిబ్బందిగావున్నా, తను చదువుకునే రోజుల్లో....విద్యార్థిగా వున్నప్పుడు.... భవిష్యత్తంతా బృందావనంలా, తియ్యగా, ఆనందంగా వూహించుకునే రోజులు...ఏదో సాధిద్దాం. ఏవేవో ఘనకార్యాలూ చేసేద్దాం అనుకునే రోజులు. మనిషికి 'సినికల్ యాటిట్యూడ్' పనికిరాదు. పెసిమిస్టిక్‌గా వుండకూడదు' అనుకునే రోజులు...అప్పుడు కథలు రాసేవాడు.

కానీ....యీ ఎనిమిది సంవత్సరాల కాలప్రవాహంలో, ఎన్ని మార్పులూ! ఆఖరికి తెల్లకాగితాలు కొనుక్కునే శక్తి కూడా లేనంతగా మారిపోయింది తన బ్రతుకు.

ఈ కాలప్రవాహంలో, తను సంపాదించుకున్న అనుభవాలన్నిటినీ పోగేసి దండగుచ్చితే, అది 'సినికల్' వాసన వస్తోంది. 'పెసిమిస్టిక్' అందాలు దానినే అంటుకున్నాయి. దానినే తను ధరిస్తున్నాడు. పరిస్థితులు మనిషిని ఎంతగా మార్చేస్తాయి....'



నిజమే

మా ఆయన నాతో పదేళ్ళ నుండీ మాటాడటంలేదు అని వంకజం కోర్టులో విడాకుల కోసం కేసు ఫైల్ చేసింది.

"నిజమేనా....?" అడిగారు జడ్జిగారు.

"నిజమే....మా ఆవిడ మాటల్ని మధ్యలో ఆపడం ఇష్టం లేకనే ఇన్నాళ్ళూ ఆమెతో మాట్లాడలేకపోయా..." అన్నాడు పరమేశ్వర్.

–గురు (హైద్రాబాద్)

ఆలోచనలు తెగినాయి. కథ చదివే ఆయన కథ చదవటం పూర్తి అయింది కాబోలు.... పుస్తకం మడిచి చంకలో పెట్టుకున్నాడు...

ఆలోచనలు మళ్ళీ మొదలు....'అదిగో ఆ చిన్నపాప ఎంత బాగుంది! యూనిఫాంలో, చక్కగా, నీటుగా బొమ్మలావుంది. తనకీ అలాంటి కూతురుంటే....!' .... ఛ....యివ్వాళ తన ఆలోచనలు మరో మెట్టుకి.... వెర్రితలలు వేస్తున్నాయి. తాడూ, బొంగరం లేదు....పిల్లకి తండ్రి అయ్యేంతవరకూ వచ్చింది వ్యవహారం.

'తిండిలేదు. అది తినేందుకు డబ్బులేదు. ఆ డబ్బు సంపాదించేందుకు పనిలేదు. ఏదీ లేకపోయినా, ఆశలూ, వూహలూ మాత్రం అనంతం.... అవును. ఈ పవిత్ర భారత దేశంలో సామాన్యుడికి కలలుగనే శక్తి యింకా చావలేదు. అంటే.... దేశం యింకా అభివృద్ధి చెందాలన్నమాట... బాగుంది....'

మరో బస్సు వచ్చింది. రెండు అడుగులు ముందుకు వెళ్ళి చూశాడు. అది కోఠీవరకూ చేరుకోదు.

ప్చ....లాభం లేదు....' బస్సు వెళ్ళిపోయింది.

'తను ఎక్కే బస్సువచ్చేది ఎప్పటికో....! యింటర్వ్యూకి చేరుకునేది ఎప్పటికో....!



## ఫొటో

ఆనందం ఇంటినుండిపారిపోయాడు. ఓ పది రోజుల తర్వాత ఇంటికి ఇలా ఉత్తరం రాశాడు.

'ఆకలితో కడుపుమాడి ఛస్తున్నా. నా ఫొటో త్వరగా పేపర్‌లో ప్రచురించండి మీ కొడుకు...'

—పి. రామకృష్ణ (కంచరపాలెం)

తీరా అక్కడికి వెళ్ళాక, ఆ మహానుభావులు వేసే ప్రశ్నలు ఎటువంటివో.... గాంధీగారి పెళ్ళి ఎప్పుడైంది? సైకిల్ చక్రంలో పూచలు ఎన్ని?.... నువ్వు ఎమ్మే ఎందుకు చదివా? 'లా' ఎందుకు చదవలేదు? అమెరికా అధ్యక్షుడు ఎన్ని పెళ్ళిళ్ళు చేసుకున్నాడు? గవాస్కర్ యిప్పటి మొత్తం ఎన్ని పరుగులు తీశాడు? కాకరకాయ ఎందుకు చేదుగా వుంటుంది?.... వాళ్ళపిండాకూడు...

'ఇన్నింటికీ సమాధానాలు చెప్పినా, 'యింక నువ్వు వెళ్ళొచ్చు. తరువాత తెలియ పరుస్తాం....' అని తోలేస్తారు. ఆ వుద్యోగం అప్పటికే ఏ మంత్రిగారి వుంపుడుగత్తె మేనల్లుడికో ఖాయమైపోయేవుంటుంది....

'అయితే.... మరి తెలిసే తనకి ఎందుకీ ప్రయాణ? ఏమో! ఆశచావక....'

"ఏవండీ... కోఠీవెళ్ళే బస్సు యిక్కడ ఆగుతుందాండీ?..." ఎవరో అడగటంతో, ఆలోచనల్ని అవతలకినెట్టి, "ఆ.... ఆగుతుందండీ." అన్నాడు శ్రీధర్.

ఎండ మండిస్తోంది.

ఇవ్వాళ తన వొంట్లో ఏం బాగలేదు. కడుపులో తిప్పుతోంది. కొంచెం అవతలకి నడిచాడు శ్రీధర్. వాంతి అయింది. జేబులో నుంచి రుమాలుఅనబడే మురికిగుడ్డతీసి నోరు, ముఖం తుడుచుకున్నాడు.

గదికివెళ్ళి పడుకుందామనిపించింది. కానీ, యింటర్వ్యూకి వెళ్ళాలి. తన భవిష్యత్తుకాటకి మరో పరీక్ష. గెలవటమో, వోడిపోవటమో... యీ వుద్యోగమైనా వస్తే...., "అయ్యా! మూడురోజులనుంచీ తిండిలేదు. వొక్కపూట తిండికూడా గగనమైపోయింది. ఈవుద్యోగం యిప్పించండి. నేను బ్రతికిపోతాను మీరు యీ వుద్యోగ[illegible]పోతే నేను బ్రతక లేను వుద్యోగంలేక, అందుమూలంగా తిండి లేక నేను చచ్చిపోతే, దేశం పరువు మరో మెట్టు దిగజారిపోతుంది. 'వుద్యోగం లేక, తిండిలేక ఎమ్మే చదివిన నిరుద్యోగి ఆకలి చావు' అని తాటికాయ అంత అక్షరాలతో పేపర్లో పడుతుంది. దేశం పరువుపోతుంది. మీకు నిజంగా ఏ మాత్రమైనా దేశభక్తి అనేది వుంటే, నాకీ వుద్యోగంయిచ్చి, బ్రతికించండి అని అడిగితే....' నవ్వు వచ్చింది శ్రీధర్‌కి తన వెర్రి మొర్రి ఆలోచనలకి.

బస్సు వచ్చింది.

బలవంతాన చోటు చేసుకుని ఎక్కాడు. వూపిరాడటంలేదు 'నయం! అసలు తను బస్సులో ఎక్కగలిగాడు.... తను ఎన్నడూ అనుకోలేదుగానీ, తను చాలా అల్పసంతోషి!'

కోఠీలో ఆగింది బస్సు.

లోపలి మనుష్యుల వత్తిడితో, నెట్టటంతో, విసిరేయబడ్డ బంతిలా తన ప్రమేయంలేకుండానే బస్సులో నుంచి బయటపడాడు శ్రీధర్.

ఒక్కసారి తనవంక చూసుకున్నాడు శ్రీధర్. పోవాలేదు. కాళ్ళు, చేతులూ వున్న స్థానాల్లోనే వున్నాయి. బట్టలు మాత్రం బాగా నలిగిపోయాయి.

* * *

తనకంటే ముందు యింటర్వ్యూకి లోపలికి వెళ్ళివచ్చిన అతన్ని అడిగాడు శ్రీధర్, "ఏం అడిగారు?" అని.

"ఏవో చెత్త ప్రశ్నలు వేశారు. మూడొంతులు నాకు తెలియనివి, ఈ వుద్యోగానికి సంబంధంలేనివి. ఈ యింటర్వ్యూలో యింతేనండీ... ఎనీవే.... బెస్ట్ ఆఫ్ లక్." అని అతను వెళ్ళిపోయాడు.

దాదాపు వో యాభై మంది పైనే వుంటారు


## ఎడ్యుకేషనల్

B.Ed/M.B.A; డైరెక్టుగా 1 సం॥లో B.A./M.A. కోర్సులకు ప్రాస్పెక్టస్ రు. 5/-

ప్రసాద్ కరస్పాండెన్స్ కోర్సెస్.
గుంటూరు-522 006



## హిప్నాటిజం నేర్చుకోండి

వినోద ప్రదర్శనలకు, వ్యాధులను నయం చేయుటకు స్వయంగాగాని, పోస్టుద్వారాగాని నేర్చుకోవచ్చు. వివరములకు రు. 5/- లు ఎమ్.ఓ. చేయండి. ఆదివారములు స్వయంగా సంప్రదించండి

డాక్టర్ వాసు, 3-4-416 బసంత్ టాకీస్‌రోడ్
కాచీగూడా, హైదరాబాద్-500027

(CA-1026)



## మీకు బేబి/బాబు కావాలా



స్త్రీసంజీవి నెం.2 సంతాననిధి

ఆపరేషన్ ఇతర వెదకి చికిత్సలతో విరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచిఎన యోగశిఖాపత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

| | |
|---|---|
| రామాలయంవీథి తెనాలి—2. | 2వ లైను కేదారేశ్వరపేట విజయవాడ— |





నరముల బలహీనత, చర్మవ్యాధులు మొదలగు దీర్ఘ వ్యాధులకు అనుభవముగల ఆయుర్వేద వైద్యులు

Dr. B. H. HANUMANTHA RAO
(Regd.)

ప్రతినెలలో నెల్లూరు అజంతా లాడ్జి (ట్రంకురోడ్) 3, 4, 5, 6 తేదీలలో కాలింపు కలదు.

ఆశా క్లినిక్

విజయాటాకీస్ వద్ద, విజయవాడ-2

అక్కడికి యింటర్‌వ్యూ కోసం వచ్చినవాళ్ళు. వున్నవి రెండు ఖాళీలు.

ఇంకా నలుగురి తరువాత, తన ఛాన్స్ వస్తుంది. అప్పటికే వొంటిగంట అయింది. వో గంట లంచ్ టైము. రెండు గంటల తరువాత మళ్ళీ యింటర్‌వ్యూ మొదలు.

* * *

బస్ ఛార్జీపోనూ, జేబులో వొకరూపాయి. పైన కొద్ది చిల్లర పైసలు వున్నాయి శ్రీధర్ దగ్గర. ఏమన్నా తిందామన్నా, తిరిగి వెళ్ళేందుకు వోయాభై పైసలు పైనే కావాలి. మిగతా చిల్లరతో ఎట్లా నాతినాలి.

మరి రేపు ?

'ఏమో ! ముందు యీ రోజు గడిస్తే....'

బాగా జ్వరం వచ్చినట్టుగావుంది శ్రీధర్‌కి. వో చిన్న బ్రెడ్‌గానీ, లేకపోతే రెండు యిడ్లీలైనా కడుపులో పడకపోతే ప్రాణం నిలిచేట్టు లేదు.

ఆ ఎండలో నెమ్మదిగా హోటల్‌వైపు దారి తీశాడు.

ఓ ప్లేటు యిడ్లీ ఆర్డరిచ్చాడు శ్రీధర్.

ఇడ్లీ రుచిగాలేదు, చేదుగావుంది. తినబుద్ధి కాలేదు. కడుపులో ఏదో బాధ.

కాఫీ తెప్పించుకున్నాడు. అది కూడా తాగబుద్ధి కాలేదు. బిల్లు చెల్లించి బయటపడ్డాడు. బయటికి వచ్చాక మరోసారి వాంతి అయింది శ్రీధర్‌కి. ఇవాళ ఇలా వాంతులు తగులుతున్నాయేమిటి?.... ఈ ఇంటర్‌వ్యూ ఎప్పుడవుతుందో ఏమో, త్వరగా రూంకి చేరి పడుకోవాలి.... సూర్యుడికి వున్న కోపమంతా లోకం మీద తీర్చుకుంటున్నాడు కాబోలు.... ఎండ తీవ్రంగా ఉంది.

మళ్ళీ వచ్చి, ఆఫీసు వరండాలో బెంచీమీద కూర్చున్నాడు. కళ్ళు మూతలు పడుతున్నాయి.

* * *

"శ్రీధర్‌గారూ." ఈ పిలుపుతో వులిక్కిపడి కళ్ళు తెరిచాడు. తనకి బాగా జ్వరంగా వుంది. ఎండకి కాబోలు. తల పగిలిపోతోంది. కళ్ళు మండుతున్నాయి. కళ్ళు తాగినవాడి కళ్ళల్లా జ్యోతుల్లా వున్నాయి.

"మీరేనండీ! లోపలికి వెళ్ళండి" అన్నాడు ప్యూను.

ప్రక్కనున్న ఫైలు తీసుకుని లేచాడు శ్రీధర్. వొళ్ళు తూలింది. కళ్ళు తిరిగినాయి. రెండు నిముషాలు నిలదొక్కుకుని లోపలికి నడిచాడు.

ఆఫీసుగది ఎయిర్ కండిషన్ గది. చల్లగా హాయిగా ఉంది.

ఎదురుగా టేబుల్ ముందర రెండుకుర్చీల్లో ఇద్దరు ఆఫీసర్లు కూర్చుని వున్నారు.

తూలుతున్నట్టుగానే వుంది శ్రీధర్‌కి. శ్రీధర్‌ని వాళ్ళు వింతగా చూశారు రెండు నిముషాలు.

'ఇతను తాగలేదుకదా' అనే అనుమానం కాబోలు. కూర్చోమని కుర్చీ చూపించాడు వొక ఆఫీసరు.

వొక ఆఫీసర్ మౌనంగానే కూర్చున్నాడు.



### నాకు తెలియదు

కాలేజి స్టూడెంట్స్ ఎక్కువగా ఉపయోగించే రెండు మాటలేమిటి ? సురేష్?" అడిగాడు లెక్చరర్.

"నాకు తెలియదు సార్..." అన్నాడు సురేష్.

"కరెక్ట్... చాలా బాగా చెప్పావు" అన్నాడు లెక్చరర్.

—గురు (హైద్రాబాద్)

ఒక ఆఫీసర్ ప్రశ్నల వర్షం కురిపించాడు.

"ఇంతకు పూర్వం, ఎప్పుడైనా నువ్వు ఇంటర్‌వ్యూకి వెళ్ళావా?"

"వెళ్ళానండీ" ప్రశ్నలూ సమాధానాలూ అన్నీ ఇంగ్లీషులోనే సాగుతున్నాయి.

"ఇది ఎన్నో ఇంటర్‌వ్యూ?"

ఒక్క క్షణం ఆలోచించాడు శ్రీధర్.

"మీరు నాకు ఉద్యోగం ఇస్తే, బహుశ ఇది ఆఖరి ఇంటర్‌వ్యూ కావచ్చు" సాధ్యమైనంత సౌమ్యంగా, నవ్వుతూ చెప్పటానికి ప్రయత్నిస్తున్నాడు శ్రీధర్.

"ఇంటర్‌వ్యూకి వచ్చేటప్పుడు నీటుగావస్తే బాగుంటుంది".

"తెలుసు సార్"

ఆఫీసర్ వేస్తున్న ప్రశ్నలకి, జ్వరం ఇంకా పెరిగిపోతున్నట్టుగా అనిపించింది శ్రీధర్‌కి. కోపం వస్తున్నది. అతని ప్రశ్నల్ని బట్టి, ఈ వుద్యోగం తనకి రాదని తెలిసిపోతూనే వుంది.

"ఇది ప్రయివేటు కంపెనీ, ఇందులో పని చేసేవాళ్ళు చాలా డీసెంట్‌గా వుండాలి. లేకపోతే, కంపెనీ ప్రిస్టేజ్ పోతుంది".

'ఈ వుద్యోగం నాకు ఇవ్వకపోతే, నా ప్రాణాలే పోయేట్టుగావున్నాయి' శ్రీధర్ మనసు మూలిగింది.

మాట్లాడలేదు శ్రీధర్. మాట్లాడే శక్తికూడా లేదు.

"యింక నువ్వు వెళ్ళొచ్చు" అన్నాడు శ్రీధర్.

కుర్చీలోనుంచి లేచాడు శ్రీధర్.

కళ్ళు తిరిగినాయి. వొళ్ళు తూలింది. తూలుతూ గదిలోనుంచి బయట వరండాలోకి


ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు
★ ఫుల్‌వాయిల్, అఫ్‌వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు... వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట..... విజయవాడ-2.



తెల్ల వెంట్రుకలు

డై అవసరంలేదు. మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్లవెంట్రుకలు మామూలు వలువులో నికిమారిస్థిరంగావుంటాయి. మెదడును చల్లపరచి జ్ఞాపకశక్తి వృద్ధిచేస్తుంది. మెదడులో పనిచేసేవారికివరప్రసాదిని. పూర్తికోర్సు చికిత్సకు ధర రు 30/- పోస్టేజి పాకింగ్ అదనం

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించినవెంటనే మచ్చల రంగులో మార్పు కన్పిస్తుంది. మా చికిత్సను పొంది అది ఎలా పనిచేస్తుందో ప్రయత్నించండి. పూర్తి జబ్బు పూర్తి వివరాలు వ్రాసి ఉచితమందు పాకెట్ పొందండి

ప్రైవేట్ జబ్బు

స్వప్న స్ఖలనం ఉన్నటువుండి అరిచుట శుక్లనష్టం దుర్బలవాట్ల వల్ల కలిగే ప్రమాదకర వాధులలో బాధపడుతున్నారా ? విజయవంతంగా చికిత్సకు పూర్తి వివరాలు వంపండి

SHYAM AYURVED BHAVAN (5)
P.O. Katri Sarai (Gaya) 805 105

వచ్చాడు. స్వర్గం లోనుంచి నరకంలోకి వచ్చినట్టుగా వుంది. చల్లటి గదిలోనుంచి వచ్చేటప్పటికి, కడుపులో తిప్పింది.

అవతలగా వెళ్ళాడు. వాంతి అయింది.

అక్కడే వున్న బల్లమీద కూర్చుందామని రెండడుగులు వేశాడు. 'తనకేదో అవుతోంది ఏమిటి?....ఏమౌతోంది? తను చచ్చిపోడుకదా మరో అడుగు వేశాడు. 'లేదు....తను బ్రతకాలి. తనకి బ్రతకాలని వుంది....ఈ వుద్యోగం రాకపోతే....మరొకటి ...తను సినిక్ కాదు. ఈ లోకంలోని వింతలూ. విడ్డూరాలూ. కష్టసుఖాలూ...అన్నీ చూడాలి. తను సినిక్ కాదు. తను బ్రతకాలి...' ఇంక అడుగు వెయ్యలేక పోయాడు శ్రీధర్. పడిపోయాడు చేతిలో వున్న ఫైలు ఆమడదూరంలో పడింది.

* * *

అప్పటికి ఇంకా ఇద్దరు, ముగ్గురు యింటర్వ్యూ చేయవలసినవాళ్ళు మిగిలిపోయారు.

కంగారు. హడావిడి. ప్యూన్ లోపలికి వెళ్ళి ఆఫీసర్లతో చెప్పాడు.

ఆఫీసర్లు ఇదరూ బయటికి వచ్చారు.

శ్రీధర్ని ఇంటర్వ్యూ చేసిన ఆఫీసర్ శ్రీధర్ దగ్గరకి వచ్చాడు. శ్రీధర్‌కి ఒంటిమీద స్పృహలేదు.

కంగారుపడి, ప్యూన్ని డాక్టర్ కోసం కబురు పంపాడు. ఈ లోపల శ్రీధర్ ముఖాన కాసిని నీళ్ళు చల్లాడు. శ్రీధర్‌లో ఎక్కడా కదలిక లేదు.

ఏమీ తోచటం లేదు ఆఫీసర్‌కి.

శ్రీధర్ పక్కనేపడివున్న ఫైలు తీసిచూశాడు.

అందులోంచి ఒక ఉత్తరం జారిపడింది. క్షణం ఆలోచించి ఉత్తరం మడత విప్పిచూసి ఉలిక్కిపడ్డాడు. అది తన రైటింగ్‌లావుంది. కంగారుగా ఉత్తరం పూర్తిగాచదవటం మొదలు పెట్టాడు.

"రచయిత శ్రీధర్‌గార్కి,

ఈమధ్య పత్రికలోవద్ద "చీకటిలోనుంచి వెలుగులోకి" అన్న మీకథ చదివాను.

మీకథ చదివినతర్వాత మీకీఉత్తరం రాయాలనిపించింది.

ఒక్కమాటలో చెప్పాలంటే మీకథ నన్ను బ్రతికించింది. చచ్చిపోవాలనుకున్న నన్ను, ఆత్మహత్యనుంచి తప్పించింది. జీవితంమీద ఆశకలిపించింది. జీవితం చావటానికికాదు. బ్రతకటానికి అని నన్ను హెచ్చరించింది.

ఒంటరివాడిని. ఎటుచూసినా చీకటి, నిరాశ నిస్పృహ, విరక్తి....

ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఆ సమయంలో అనుకోకుండా మీ కథ చదవటం జరిగింది. 'చచ్చిపోవాలనుకున్నవాడివి, కథలతో, కాకరకాయలతో నీకేంపని?' అని అడక్కండి. నేను చేసుకున్న నిర్ణయం ఏ క్షణంలోనైనా అమలు చేయాలనుకున్నాను.

ఒక్కసారి కాదు.... నాలుగుసార్లు చదివాను మీ కథ. నా అజ్ఞానం నన్ను కాస్త వదిలింది. చచ్చి సాధించేదేమిటి అనిపించింది. బ్రతకాలనే కోరిక కలిగింది. నా మనసు మారింది. నా నిర్ణయం మార్చుకున్నాను.

అజ్ఞానంలోవున్న మనిషి మనసు మార్చి ఆలోచింపజేసి, బ్రతుకుమీద ఆశలు కలిగించి, కొత్త జీవితం ప్రసాదించ గలిగిన మీ కథ చాలా గొప్పది. దాన్ని సృష్టించిన మీరు చాలా గొప్పవారు.

సాహిత్యం ఎంత గొప్పదో నాకిప్పుడర్థమైంది. ఏ కళ అయినా మనిషి మానసిక వికాసానికి తోడ్పడి. కొంచెమైనా అజ్ఞానాన్ని పోగొట్టగలిగేదిగా వుండాలి.

ప్రత్యక్షంగా మీ కథ, పరోక్షంగా మీరు నన్ను బ్రతికించారు. మీ కథ మాత్రం చాలా జాగ్రత్తగా వుంచుకున్నాను. మీ చేతినుంచి ఇంకా గొప్ప సాహిత్యం రావాలని, మీరు పదికాలాలపాటు చల్లగా ఉండాలనీ ఆశిస్తాను. ఎప్పుడైనా, ఎప్పటికైనా మిమ్మల్ని చూడాలని వుంది.

ఇటు
రమణరావు"

తన సంతకం అది!....ఏనాటి ఉత్తరం అది!! ఇతను రచయిత శ్రీధరా! ఎంత జాగ్రత్తగా దాచుకున్నాడు ఉత్తరాన్ని. తను కూడా అతని కథ ఇప్పటికీ అంత పదిలంగా దాచుకున్నాడు.

ఇంతలో డాక్టర్ వచ్చాడు.

"డాక్టర్ ఇతను సడన్‌గా పడిపోయాడు. చూడండి" అప్పటికే ఆఫీసర్ రమణరావు హృదయంలో ఏదో బాధ.

డాక్టర్ శ్రీధర్ని పరీక్షించాడు.

ఆశగా చూశాడు ఆఫీసర్ రమణరావు డాక్టర్‌వంక.

"లాభంలేదండి అయిపోయింది. తిండి తిన్నట్టులేదు కొన్ని రోజులుగా. ఎండదెబ్బ బాగా తగిలింది." అన్నాడు డాక్టర్.

తన రచన ద్వారా తనకి ప్రాణదానంచేసి, బ్రతుకు మీద తీపికల్పించిన రచయిత, ఈనాడు తను యింత వున్నతమైన స్థానంలో వుండటానికి పరోక్షంగా కారణమైన రచయిత శ్రీధర్, తిండిలేక చచ్చిపోయాడా—?...?

అంటే...అంటే.... అతనిస్థితిని మరోలా అర్థంచేసుకున్న తనెంత మూర్ఖుడు!

ప్రక్కనేపడివున్న శ్రీధర్ ఫైల్లోని శ్రీధర్ ఎమ్మే డిగ్రీ సర్టిఫికెటు గాలికి రెపరెపలాడినాయి.

*


దుందుభినామ సంవత్సర

## ఆంధ్రభూమి పంచాంగం

విడుదలయింది

ఎంతో కాలంగా మీరు ఎదురుచూస్తున్న పంచాంగం విడుదలయింది ఏజెంట్లకు పంపిస్తున్నాము. వెంటనే ఏజెంట్లవద్ద మీ కాపీ తీసుకోవచ్చు.

దుందుభినామ సంవత్సర ప్రామాణిక ఆంధ్రభూమి పంచాంగంలో నిరుటిమాదిరిగా తేదీలవారిగా సూర్యరాశి ఫలితాలు మాత్రమేగాక మామూలు గోచారఫలితాలు గృహవాస్తు వివరాలు, అంకెల ప్రభావం, నిరయన గ్రహస్ఫుటం 1982 జనవరి నుండి 15 నెలల సాయన గ్రహస్ఫుటం, గంటలు ఘడియలలోకూడా తిథ్యాదులు, శీచక్రం, లగ్నారంభ కాలాలు, సాయన లగ్నాది ద్వాదశ భావసాధన పటిక ఇంకా ఎన్నో వివరాలున్నాయి. మొత్తం పుటలు 290. పంచాంగ కర్తలు శ్రీ బిజుమళ్ళ సూర్యనారాయణశర్మ సిద్ధాంతి శ్రీ వి. వి. రావ్.

ప్రతి వెల రూ 6 రిజిష్టర్డ్ పోస్టు ద్వారా రూ 9

వి. పి. పద్ధతి లేదు.

సర్క్యులేషన్ మేనేజర్
దక్కన్ క్రానికల్ గ్రూపు